# జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తాం ..

– ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



*హుజురాబాద్, నవంబర్ 3, ప్రజాజ్యోతి :*

జర్నలిస్టులకు ఇచ్చిన నివేషన స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఆదివారం స్థానిక సిటీ సెంట్రల్ హాల్ లో "పౌర సమాజంతో మాట – ముచ్చట" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం | 4 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 5




- తెలంగాణను అక్షరాస్యత లో ఆఖరిన నిలిపింది బిఆర్ఎస్సే
- తెలంగాణలో అభివృద్ధికి పైసలు లేవు
- ప్రభుత్వం సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నప్పుడు పోరాటం ఎందుకు
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

## తెలంగాణ పునః నిర్మాణానికి
# విధివిధానాలు

*హుజురాబాద్, నవంబర్ 3, ప్రజాజ్యోతి :*

తెలంగాణరాష్ట్రఅభివృద్ధిపూర్తిగాఅస్తవ్యస్తంగామారిందనితెలంగాణపునఃనిర్మాణానికివిధివిధానాలురూపొందిస్తున్నామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ లోని సిటీ సెంటర్ లో తెలంగాణ జన సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ముక్కెర రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన "పౌర సమాజంతో మాట – ముచ్చట" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ...తెలంగాణరాష్ట్రఏర్పాటుఏఒక్కరివల్లనోజరగలేదని, తెలంగాణప్రజలఅందరిసహకారంతోనేరాష్ట్రఏర్పాటుసాధ్యమైందనిఅన్నారు. బీఆర్ఎస్ 10సంవత్సరాలపాలనలోపోరాడే గుణం మర్చిపోయామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యలపై పోరాడితే నాటి ముఖ్యమంత్రి నిర్బంధాలకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు వినేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు పోరాటాలు ఎందుకని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణలో అభివృద్ధి కంటే అప్పులు ఎక్కువ అయ్యాయని, తెలంగాణను అభివృద్ధి చేయాలంటే వీలు కావడం లేదని ప్రతినెల అప్పులు కట్టడానికి ఇబ్బందిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐదు నుంచి ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ అభివృద్ధి చేయలేదన్నారు. విద్య వైద్యరంగంలో రాష్ట్రం పూర్తిగా

మిగతా 2 లో...



## మ్యాట్రిమోనీ పేరుతో..
# ఘరానా మోసం

- బాధితుల నుంచి రూ. లక్షలు వసూళ్లు
- నిదితులను అరెస్టు చేసిన పోలీసులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వినతి

*గోదావరిఖని , నవంబర్ 3, ప్రజాజ్యోతి*

వివాహాలు చేయిస్తామని నమ్మబలికి ఓ భార్య భర్తలు ఇద్దరు బాధితుల నుంచి లక్షల లూటి చేశారు.భార్యాభర్తలు ఇద్దరు కలిసి మాట్రిమోని పేరుతో సైబర్ నేరాలకు పాల్పడ్డారు.అమాయక ప్రజలను మోసం చేసి చివరికి పోలీసులకు పట్టుబడ్డారు ఘరానా మోసగాళ్ళు .బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు చాకచక్యంగా టెక్నాలజీ సహాయంతో కేసును చేధించారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని రూ.17,00,000 మోసపోయి గత నెల 5న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం తో

మిగతా 2 లో...





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

*సుల్తానాబాద్, నవంబర్ 3, ప్రజాజ్యోతి*

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ , నారాయణపల్లి ,ర్యాకల్ దేవ్‌పల్లి,రాములపల్లి గ్రామాల్లో సుల్తానాబాద్ మండలంలోని,కందునూరిపల్లి, సుగ్లంపల్లి గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు

మిగతా 2 లో...

## జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తాం..

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరు సాయి కృష్ణ, సభ్యులు పోతరాజు సంపత్, కామని రవీందర్, పిల్లల సతీష్, గొప్పగాని మహేష్, టేకుల సాగర్, పబ్బ తిరుపతి, వేల్పుల సునీల్, చిట్టెంపల్లి సృజన్ తేజస్విరాజ్, తాటిపాముల దేవేందర్, గోస్కుల రాజ్ కుమార్, కుడికాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## మ్యాట్రిమోనీ పేరుతో ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి...)

డిజి షికా గోయల్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాలతో వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డి ఎస్ పి యం.వెంకటరమణ ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి రంగంలోకి దిగారు.కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులనిద్దరిని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామం లో పట్టుకున్నారు. విచారించగా ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా కు చెందిన ఏ 1 కారుడ్రవర్ ఎర్ర వెంకటనాగరాజు(29) ,ఏ 2 రామంచ సౌజన్య(26) హరిపురం గ్రామం ముత్తారం మండలం అని తెలిపి ఇద్దరు కలిసి తెలుగు మ్యాట్రిమోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్లో వారి సెల్ ఫోన్ నెంబర్ తో అమ్మాయిల పేరుతో ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేసి వేరే అందమైన అమ్మాయిల ఫోటోలు అప్లోడ్ చేస్తూ అబ్బాయిలకు రిక్వెస్ట్ పెట్టేవారు .ఎవరైతే వాటికి స్పందిస్తారో, వారి దగ్గర నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. తమ అమ్మకు ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్ లో ఉందని హాస్పిటల్ కి ఖర్చులకు డబ్బులు కావాలని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసేవారు.నిందితులిద్దరిని అరెస్ట్ చేసి ఆదివారం జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.కాగా ప్రజలు మ్యాట్రిమోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి రిక్వెస్ట్ రాగానే వాటికి స్పందించి సైబర్ మోసాలకు గురికావద్దని, జాగ్రత్తగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ డి ఎస్ పి యం.వెంకటరమణ ప్రకటనలో కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

(మొదటి పేజీ తరువాయి...)

రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు అలా వేసుకోవడం ద్వారా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ డిసెంబర్ నెలలోనే నాట్లు వేసుకునే విధంగా నార్లు వసుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్యాకేజి -3 శ్రీరాములపల్లి 1,11 వ వార్డుల్లో టి యు ఎఫ్ ఐ డి సి 41,21,000/-రూపాయల నిధులతో సి.సి రోడ్డు నిర్మాణం కోసం పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి - రాజమల్లు, వార్డు కౌన్సిలర్ పసడ్ల మమత సంపత్ సమా రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లు విజయ భాస్కర్ రెడ్డి ,సిరిగిరి శ్రీనివాస్,మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, సాయిరి మహేందర్, రాములు చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, రవి, దుగ్యాల సంతోష రావు , వెంకటేశ్వరరావు , సంతోష్ రావు,తిరుపతి గౌడ్ , సత్యం , అమ్ముల రమేష్, వెంకటేష్, రమేష్,కొండల్ రెడ్డి , శేఖర్,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పునః నిర్మాణానికి విధివిధానాలు మొదలుపెడుతున్నాం



(మొదటి పేజీ తరువాయి...)

పది సంవత్సరాల కాలంలో వెనుకబడిందని దానిని దారిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడిందని త్వరలోనే విద్య, వైద్యంపై పూర్తిస్థాయిలో విశ్లేషణ చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం అక్షరాస్యతలో చివరి వరసన నిలవడానికి టిఆర్ఎస్ పార్టీ కారణమని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో కాలేశ్వరం నుంచి కనీసం 50వేల ఎకరాలకు కూడా నీళ్లు పారలేదని, కాలేశ్వరం కట్టడానికి మాత్రం లక్ష కోట్లు ఖర్చయ్యని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య సంస్థలను నిర్వీర్యం చేయడం వల్లే తెలంగాణ అక్షరాస్యత లో చివరి వరుసలో నిలవాల్సిన పరిస్థితి కల్పించింది టిఆర్ఎస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథలో కూడా 50 వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. డిస్కం, ట్రాన్స్కో , జెన్కోలు కూడా పూర్తిగా నడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 26 లక్షల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ అవసరం ఉంటే రెండు లక్షల మాత్రమే కట్టి వదిలేసారన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విభాగాల్లో ఎమర్జెన్సీ ఏర్పడిందని వాటి పునరుద్ధరణ సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ కోసం ప్రజలంతా ఏకమై పోరాడారని త్యాగాల తెలంగాణ ప్రజలకు భోగాలు వద్దని కనీస సౌకర్యాలైన కల్పించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చూడలేదని అన్నారు. తాను ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత పని ఎక్కువగానే చేస్తున్నానని పబ్లిసిటీ అవసరం లేదని అందుకే మీడియాలో రావడం లేదన్నారు. హుజురాబాద్ లోని అంబేద్కర్ భవన నిర్మాణంతో పాటు పివి జిల్లా సాధనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల స్పష్టమైన వైఖరితో ఉందని వారికి కొన్ని రోజుల క్రితమే ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేశారని, వాటి అమలు కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం గత పాలకుళ్ళలా కాకుండా ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ప్రతి సమస్యను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.- సమస్యల పుష్కారానికి కృషి చేస్తా - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్లపాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని,తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు.విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్,సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైసరీ బోర్డులో నియమించామని,ఆకునూరి మురళీ,పి.ఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు. అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సమావేశాలు జరుగుపుకోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన అంబేద్కర్ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలకు సంబంధించి జమ్మికుంట, హుజురాబాద్ హాస్పిటల్స్ కు చెరొక పదిహేను లక్షలు ఇప్పటికే కేటాయించామని తెలిపారు. వైద్యుల కొరత ఉన్నది నిజమేనని దానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా,పౌర సమాజ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఇచ్చినందుకు నిర్వాహకులను అభినందించారు.గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పాత్రికేయుల నివేశన స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని,గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నట్టు ఆలస్యం అయిన త్వరలో జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమస్య తెలిసిన కావాలనే జర్నలిస్టులను,ఎల్ఐసి వారిని మోసం చేశారని,ప్రజా ప్రభుత్వంలో ఏలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల ప్రభాకర్, కళాకారులు నేర్నాల కిషోర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన హెర్నియా ఆపరేషన్ చేసిన సప్తగిరి హాస్పిటల్ డాక్టర్లు

### మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం - డాక్టర్ జి వంశీ కృష్ణ

**జమ్మికుంట, నవంబర్ 3, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వంశీకృష్ణ అరుదైన హెర్నియా ఆపరేషన్ చేసి జమ్మికుంట హాస్పిటల్స్ లో మొదటిసారిగా సరికొత్త రికార్డు సృష్టించారు.. వీణవంక మండలం శ్రీరాములపేట కు చెందిన దేవునూరి రాజేందర్ 41సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతూ జమ్మికుంట, హన్మకొండ, కరీంనగర్ పట్టణాల్లో వివిధ హాస్పిటల్స్ వైద్యం చేపించుకున్న తగ్గక పోవడం తో వారి బంధువులు జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి హాస్పిటల్ లో చూపించుకొమ్మని





సలహా ఇవ్వగా ఆదివారం హాస్పిటల్ కి వైద్యం కోసం వెళ్ళాగా డాక్టర్ వంశీ కృష్ణ అవసరమైన పరీక్షలు చేసి హెర్నియా తో కడుపులో పేగు బయటకి రావడం ద్వారా బాధపడుతున్నట్లు గుర్తించి ఆదివారం రాజేందర్ కి హెర్నియా ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తెలుపగ కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆదివారం సాయంత్రం లాప్రోస్కోప్ ద్వారా విజయవంతం గా జమ్మికుంట లో మొట్టమొదటి సారి ఆపరేషన్ చేసి డాక్టర్ వంశీ కృష్ణ సరికొత్త రికార్డు సృష్టించారు.... ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ కరీంనగర్ హనుమకొండ హైదరాబాద్ లాంటి హాస్పిటల్స్ లో హెర్నియా ఆపరేషన్ లాప్రోస్కోప్ ద్వారా చేసినట్లయితే సుమారు 1లక్ష నుండి లక్ష 50 వేల వరకు ఉంటుందని నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ కి సప్తగిరి హాస్పటల్ కేవలం తక్కువ మొత్తంలో చేసినట్లు తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్యా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.. ఆపరేషన్ ను తన హాస్పిటల్ సిబ్బంది తో సుమారు 2గంటల పాటు లప్రోస్కోప్ ద్వారా ఆపరేషన్ చేసినట్లు తెలిపారు..ఈ ఆపరేషన్ లో డాక్టర్ జి. వంశీకృష్ణ తో పాటు అనస్థిషియా డాక్టర్ సుమన్,హాస్పిటల్ సిబ్బంది సతీష్,నాగరాజు,దేవిక పాల్గొన్నారు.

## చిత్రాకారుడిని సన్మానించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు



**రామగిరి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తండ్రి దివంగత శ్రీపాదరావు చిత్రాన్ని, గ్రామంలోనీ గల చౌరస్తాలో చిత్రీకరించిన కొత్తూరి మోహన్ నీ మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ఆది వారం బేగంపేట గ్రామంలో సన్మానించారు. రామగిరి ఖిల్లా పర్యటనలో భాగంగా బేగంపేట గ్రామానికి వచ్చిన శ్రీనుబాబు వారి తండ్రి శ్రీపాదరావు చిత్రాన్ని చిత్రీకరించిన పటాన్ని చూసి తిలకించి, చిత్రకారుడు మోహాన్ నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## రెడ్డిల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దాం

★ రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడిగా కాటం సంపత్ రెడ్డి మరోసారి ఎన్నిక..

★ పెద్ద ఎత్తున హాజరైన రెడ్డి సంఘం సభ్యులు..





**చిగురుమామిడి నవంబర్ 03 :(ప్రజాజ్యోతి )**

రెడ్డిల హక్కుల సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రెడ్డి ఐక్యవేదిక మండల సర్వసభ్య సమావేశంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో రెడ్డి ఐక్యవేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.రెడ్డి ఐక్య వేదిక సంఘం మండల అధ్యక్షునిగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన కాటం సంపత్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా రామంచ గ్రామానికి చెందిన వంటకాల సంపత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా సీతారాంపూర్ గ్రామానికి చెందిన సంది రాజిరెడ్డి,రేకొండకు చెందిన వర్ణ కొండాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతి రెడ్డి కొండల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవాబుపేట గ్రామానికి చెందిన కాంతల మహిపాల్ రెడ్డిని,సహాయ కార్యదర్శులుగా యాల్ల జనార్ధన్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,రెడ్డి ఐక్య వేదిక మండల యూత్ అధ్యక్షులుగా సీతారాంపూర్ గ్రామానికి చెందిన చామకూర చంద్రశేఖర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ రెడ్డిలు అందరు ఐక్యంగా ఉండి రెడ్డి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షునిగా ఎన్నికైన కాటం సంపత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రెడ్ల పక్షాన సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూంపల్లి రాఘవరెడ్డి,రేకులపల్లి రవీందర్ రెడ్డి,బండ గోపాల్ రెడ్డి,కరీంనగర్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి,పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి,మండలంలోని అన్నిగ్రామాల రెడ్డి సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సంఘ సభ్యులు పీచు తిరుపతిరెడ్డి,ఎల్లారెడ్డి రాజిరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి,నందికొండ మల్లా రెడ్డి,కాటం సంజీవరెడ్డి, వంగాల రాఘవరెడ్డి,హనుమండ్ల రాజిరెడ్డి, పన్యాల జగన్ రెడ్డి,కిరణ్ రెడ్డి,కలవల రాజశేఖర్ రెడ్డి,ఇంద్రారెడ్డి,శివరాజు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,గాజుల అంజిరెడ్డి,పన్యాల మహేందర్ రెడ్డి,సారబుడ్ల రాఘవ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సమ్మిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

### పట్టభద్రులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలి

### కరీంనగర్ పట్టణ కేంద్రంలో పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ బి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణ కేంద్రంలోని గిద్దె గిద్దె పేరుమండ్ల స్వామి ఆలయ మైదానంలో వాకర్స్ తో , జిల్లా గ్రంథాలయ లో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.రానున్న రోజుల్లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులనుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మస్య లను పరిష్కరిస్తామన్నారు .. ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల స్కాలర్షిప్, రీయింబర్స్మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.తాను గెలిచాక పైసమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఆరు నె లల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని అన్నా రు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచి తం గా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరిచేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ, ఎంబీఎస్ అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు.మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్మికులందరిని తక్షణమే పర్మినెంట్ చేయాలి

### ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్






**మెట్ పల్లి, ప్రజా జ్యోతి, నవంబర్ 03:**

పట్టణంలోని మున్సిపాలిటీలో ఈరోజు మహాజన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ & ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేరవిచంద్రన్,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికులకు తక్షణమే పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు ఈఎస్ఐ డిస్పెన్సరీ తక్షణమే ఏర్పాటు చేయాలి అధికారులు. తెలంగాణ రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే పదవి విరమణ పొందిన జీ.గంగమ్మ కు రాష్ట్ర నాయకులు సన్మానం చేయడం జరిగింది. అనంతరం మెట్ పల్లి మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 28 మంది కౌన్సిల్ సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు బి.మధురమ్మ , సలహాదారులు హుస్సేన్ , అధ్యక్షులు బి.లక్ష్మణ్ , కార్యనిర్వాక అధ్యక్షులు ఎల్ మహేష్ కుమార్ , ఉపాధ్యక్షులుగా ఎల్ సంజీవ , డి.తిరుపతమ్మ , ప్రధాన కార్యదర్శి టి.నవీన్ , సహాయ కార్యదర్శులుగా ఎల్.మహేష్ , బి.నర్సయ్య , డి.లక్ష్మి , ఆర్గనైజర్ సెక్రెటరీలు యు.శ్రీను ,జై.సాయిలు , కోశాధికారి ఎల్.శ్రీకాంత్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆరుగురుని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత ఎల్ శ్రీకాంత్ వహించారు. ఈ కమిటీని రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఏనుకున్న కమిటీని ప్రకటిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ...

# విద్య రంగానికి పెద్దపీట

### –కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, నవంబర్ 3, ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పేద విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకోవాలనేదే తమ ప్రభుత్వ అభిమతమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో చదివే పేద విద్యార్థిని,విద్యార్థులకు ప్రతినెల చెల్లించే డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అనేక ఇబ్బందులు గురి చేసిందని గుర్తుచేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలు ఒకొకటిగా తీరుస్తూ వారికి అండగా ఉంటూ, విద్యారంగంలో ఉద్యోగాల కల్పనలో ముందు ఉంటామని అన్నారు.

# మాస్టిన్ కులస్తుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి..

**ప్రభుత్వాలు మాస్టిన్ కులస్తులను గుర్తించకపోవడం బాధాకరం..**

**మాస్తిన్ కులస్తుల హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన..**

**మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల నరసయ్య..**

**రామంచలో ఘనంగా మాస్టిన్ హక్కుల పోరాట సమితి ప్రథమ సదస్సు..**



*చిగురుమామిడి ,నవంబర్ 03, (ప్రజాజ్యోతి )*

మాస్టన్ కులస్తుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల నరసయ్య పిలుపునిచ్చారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో మాస్టిన్ హక్కుల పోరాట సమితి ప్రథమ సదస్సును పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మాస్టిన్ కులస్తుల హక్కులను కాలరాస్తున్నారని,తమ హక్కులను తమకు దక్కకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవ్వరు ఎస్సీ ఉపకులాలను పట్టించుకున్న పాపాన పోలేదని,ఇప్పటికైనా తమ ఉప కులాలను గుర్తించి తమకు రావలసిన హక్కులను నిధులను,సదుపాయాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ ఉపకులాలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే ఏబిసిడి వర్గీకరణలో తమ కులాన్ని ఏ లో గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ స్వరాష్ట్ర కోసం ఉద్యమించిన తము మరోసారి తమ హక్కుల సాధన కోసం ఉద్యమం ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు.78సంవత్సరాల భారతదేశంలో మాస్టిన్ కులాన్ని గుర్తించకపోవడం బాధాకరంగా ఉందన్నారు.ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేక దీన స్థితిలో జీవిస్తున్నామని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో తమ కులాన్ని గుర్తించి తమకు రావలసిన అటువంటి హక్కులను మాకు ఇప్పియ్యవలసిందిగా డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ తమ మాస్టిన్ కులాన్ని గుర్తించి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు.భూమిలేని పేదలను గుర్తించి 5ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని,ఒక ట్రాక్టర్‌ను సబ్సిడీలో ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్,మాస్టిన్ హక్కుల రాష్ట్ర నాయకులు బుద్దుల రమేష్, నాగిళ్ల కిష్టయ్య,దర్శనం సంపత్, సిద్దిపేట జిల్లా నాయకులు దర్శనాల సారయ్య,నాగిళ్ల పెంటయ్య,నాగిళ్ల నాగరాజు, రామంచ మాస్టిన్ కాలనీవాసులు 200మంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు



*చిగురుమామిడి ,నవంబర్ 03, (ప్రజాజ్యోతి )*

చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బిసి సంక్షేమా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ 53వ, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ గారిని శాలువాలతో సత్కరించారు. బర్త్ డే కేకు వితరణ అనంతరం స్వీట్లు పంచి పెట్టారు.పెద్ద ఎత్తున బానా సంచా కాల్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు గీకురు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో డి సి సి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, యం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బెజ్జంకి అంజయ్య, చిగురుమామిడి మండల బి సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, ఇందుర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, నాయకులు గందె రమేష్, పిట్టల శ్రీకాంత్, చెల్పూరి విష్ణుమా చారి, గట్టు ప్రశాంత్, పెసరి శ్రీనివాస్, గుజ్జుల రాజు, కాశరాజు నాగరాజు, చిట్టెల కృష్ణ, అన్న సమ్మయ్య, నిలిగొండ దశరథం, నిలుగొండ తిరుపతి, కూన తిరుపతి, గట్టు రంజిత్, దైవల శ్రీకాంత్ , కూన సురేష్,నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకుల అరెస్టు

**పట్టణ టౌన్ సీఐ వేణుగోపాల్**



*జగిత్యాల, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు., పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్నారని పక్కా సమాచారంతో ఆదివారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ముగ్గురు యువకులు ఓ స్కూటీలో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. నిందితులైన బాలెపల్లి గ్రామానికి జక్కుల మధు, వెంగళాయిపేటకు చెందిన రాచర్ల వంశీ, కుక్కలగూడురు గ్రామానికి చెందిన నలిమెల వినోద్లను అదుపులోకి తీసుకొని విచారించామని తెలిపారు. తక్కువ ధరకు ఇతర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకవచ్చి పట్టణం, పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు. రాచర్ల వంశీపై గతంలో రెండు గంజాయి కేసులు నమోదు అయ్యాయని, నలిమెల వినోదపై గతంలో ఏడు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గంజాయి తరలించినా, విక్రయించినా, సేవిస్తూ పట్టుబడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయి విక్రయిస్తున్న వారి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఎమ్మెల్సీ కోదండరాం కి వినతి పత్రం అందజేసిన మార్కెట్ సిబ్బంది



*జమ్మికుంట, నవంబర్ 3, ప్రజాజ్యోతి :*

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల యందు పని చేసే దాదాపు 1060 మంది సెక్యూరిటీ గార్డ్స్ ని మినిమమ్ టైం స్కేల్ పద్ధతిన 1994 నుండి దశల వారిగా నియమితులమై దాదాపు 30 సంవత్సరాలుగా మార్కెట్ కమిటీల యందు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నామని అందరిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ ప్రొపెసర్ కోదండరామ్ కి తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగుల సంఘం తరుపున హుజురాబాద్ లో వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం రూ.6700– లు ఇచ్చారని దాని తర్వాత మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం 13వేలు చేశారని 11వ పి.ఆర్.సి.లో మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్విస్ వేతనం 19వేలను ఇప్పిస్తూ మమ్మల్ని రెగ్యులర్ చేయడం వలన ప్రభుత్వం పై ఎటువంటి భారము పడదని మార్కెట్ సిబ్బంది సంపత్ గట్టయ్య కోరారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం



*జమ్మికుంట, నవంబర్ 3, ప్రజాజ్యోతి :*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో గురుకుల పాఠశాలలో, వసతి గృహాలు, రెసిడెన్స్ స్కూల్ లో, బీసీ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మైనార్టీ గురుకుల పాఠశాలలో మెస్ చార్జీలు, కాస్మొటిక్స్ చార్జీలు పెంచినందున, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ – బి అధ్యక్షుడు మోలుగురి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో పాలాభిషేకం చేశారు..ఈ సందర్భంగా మోలుగురి సదయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని ఛార్జీలతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యార్థుల కు న్యాయం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మదన్ రావు, ఫిషర్మెన్ నాయకులు పింగిలి రాకేష్, బండి మల్లేష్, రవీందర్, సతీష్ రెడ్డి, బుర్ర కుమార్ గౌడ్, దుగ్గల భాస్కర్, ఇమ్రాన్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జపానియా, దొడ్డే సదానందం, తోట సప్న, బుడిగే శ్రీకాంత్, 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు..

# గొల్లపల్లి లో నీటి సమస్య పరిష్కరించండి

*వీణవంక నవంబర్3: ప్రజాజ్యోతి:*

వీణవంక మండలంలోని మామిడాలపల్లి – గొల్లపల్లిలో 10 రోజులుగా నీటి సమస్యను కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కి నీటి సమస్యపై తెలియజేసినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల యాదవ సంఘ అధ్యక్షుడు మ్యాకల కొమురయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ లో నిధులు లేవని చెప్తున్నారని తాత్కాలికంగా నీటి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు నీటిని సరఫరా చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, వంగ రమేష్, రాకేష్, రాజు, ప్రవీణ్, మనోజ్, ప్రదీప్, సది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

**శనిగరం లక్ష్మి చూపు సజీవం.**

**సంస్మరణ సభలో సదాశాయ ఫౌండేషన్ సభ్యులు.**



*జమ్మికుంట, నవంబర్ 3, ప్రజాజ్యోతి :*

జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శనిగరం తిరుపతయ్య మాతృమూర్తి శనిగరం లక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆదివారం హనుమకొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆమె సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశాయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, శనిగరం లక్ష్మి మృతి చెందిన ఆమె కళ్ళు సజీవంగా ఉన్నాయని ఆమె మృతితో కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు దానం చేయడం జరిగిందని ఆ కండ్లను మరో ఇద్దరూ అంధత్వంతో ఉన్నవారికి చూపు వచ్చేలా చేయడం జరిగిందని వారు తెలిపారు. నేత్రదానంపై అవగాహనతో డాక్టర్ తిరుపతయ్య తన మాతృమూర్తి నేత్రాలను కుటుంబ సభ్యుల సహకారంతో దానం చేయడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. నేత్రదానంపై అపోహలు అవసరం లేదని మనం చనిపోయిన తర్వాతనే నేత్రాలను తీసుకుంటారని దాని ద్వారా మృతుడికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అతను చనిపోయినప్పటికీ అతని కండ్ల ద్వారా మరో ఇద్దరికి చూపు లభిస్తుందని ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయడంపై అవగాహన పెంచుకొని ముందుకు రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, డాక్టర్ తిరుపతయ్య, సుజాత, రమాదేవి, మనుమలు మనమరాలు హరికృష్ణ విజయ దేవేందర్ సుజాత సచిన్ శ్రేష్ఠ లకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి సదాశాయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జ్ఞాపికను అందజేశారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ భువనగిరి రాజు తదితరులు పాల్గొన్నారు..